# సామాజికాంశాలు

## సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ

అక్రమ దత్తతలు యొక్క తాజా కేసుల విచారణ సందర్భంగా మహిళా–శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నెలలోపు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలోని అన్ని పిల్లల సంరక్షణ సంస్థలను సిఎఆర్ఎ వద్ద నమోదు చేసుకొని అనుసంధానమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

**నేపథ్యం:**

- ❖ పిల్లల సంరక్షణ కేంద్రాల తప్పనిసరి నమోదు మరియు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటి (సిఎఆర్ఎ)కు అనుసంధానం చేయడం అనే అంశాలను జువైనల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ 2015లో పేర్కొనడం జరిగింది.

**సిఎఆర్ఎ:**

- ❖ సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటి (సిఎఆర్ఎ) అనేది మహిళా–శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన చట్టబద్ధ సంస్థ.
- ❖ ఇది భారతీయ పిల్లల దత్తతకు నోడల్ సంస్థగా విధులు నిర్వర్తిస్తుంది. మరియు ఇది దేశంలోపల; భారత్‌కు ఇతర దేశాల మధ్య దత్తతల క్రమబద్ధీకరణను పర్యవేక్షణను చూస్తుంది.
- ❖ 2003లో భారత ప్రభుత్వం ఆమోదించిన హేగ్ కన్వెన్షన్ ఆన్ ఇంటర్ కంట్రీ అడాప్షన్‌లో పేర్కొన్న నిబంధనల మేరకు ఇంటర్ కంట్రి అడాప్షన్ (భారత్‌కు ఇతర దేశాల మధ్య దత్తత)పై కేంద్ర ప్రాధికార సంస్థగా సిఎఆర్ఎను రూపొందించారు.
- ❖ సిఎఆర్ఎ ప్రాథమికంగా అనాథలను దత్తత తీసుకోవడంలో మరియు దాని సంబంధిత/దాని చేత గుర్తించబడిన దత్తత సంస్థల ద్వారా విడిచిపెట్టబడిన పిల్లలను దత్తత తీసుకోవటంలో కృషి చేస్తుంది.

**హేగ్ కన్వెన్షన్:**

- ❖ హేగ్ కన్వెన్షన్ అనేది విదేశాలలో చట్టవిరుద్ధమైన, క్రమరహితమైన, పిల్లల దత్తతకు సంబంధించిన నష్టాల నుండి పిల్లలు మరియు వారి కుటుంబాలకు రక్షణ కల్పిస్తుంది.

**Key Words:**

CARA - Ministry of Women and Child Development - directs state government against illegal adoptions - Hague Convention - in Telugu

**ప్ర. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటికీ సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి?**

ఎ) ఇది ఒక చట్టబద్ధ మరియు రాజ్యాంగబద్ధ సంస్థ.

బి) దీనిని హేగ్ కన్వెన్షన్ నిబంధనల మేరకు ఏర్పాటు చేశారు.

సి) ఇది భారతదేశంలోను, భారతదేశం మరియు ఇతర దేశాలకు మధ్య దత్తతలకు సంబంధించిన అంశాలపై పర్యవేక్షణ కలిగి ఉంటుంది.

సరైన దానిని గుర్తించండి.

1) ఎ మాత్రమే　　2) ఎ మరియు బి

<u>3) బి మరియు సి</u>　　4) ఎ, బి మరియు సి

# పాలిటీ & గవర్నెన్స్

## అస్సోం విచ్ హంటింగ్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

2015 ఆగస్టులో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన అసోం విచ్ హంటింగ్ (ప్రొహిబిషన్, ప్రివెన్షన్ అండ్ ప్రొటెక్షన్) బిల్లు 2015కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేశారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారనుంది.

- ❖ రాష్ట్రవ్యాప్తంగా మంత్రగాళ్ళు (విచ్) అనే నెపంతో వారిపై దాడులు రోజురోజుకు పెరిగిపోతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ఇటువంటి సంఘటనలను అరికట్టనుంది.
- ❖ మానవ హక్కులపై విశ్వవాళి ప్రకటన స్ఫూర్తితో ఈ చట్టాన్ని రూపొందించారు. మంత్రగాళ్ళ నెపంతో జరుగుతున్న హత్యలు ప్రాథమిక మానవ హక్కులకు విఘాతం కలిగిస్తున్నాయి.

**బిల్లు ముఖ్యాంశాలు:**

- ❖ ఒక వ్యక్తిని మంత్రగాడిగా గుర్తించడం లేదా పిలవటం వంటి చర్యలకు పాల్పడితే రూ.5లక్షల జరిమానాతో పాటు ఏడు సంవత్సరాల జైలుశిక్ష విధిస్తారు. దీనిని ఐపిసి 302 సెక్షన్ ద్వారా తీసుకొచ్చారు.
- ❖ ఒక వ్యక్తిని మంత్రగాడిగా ముద్ర వేసిన మీదట సదరు వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడితే శిక్షా కాలాన్ని జీవిత ఖైదుగా మార్చి అదనంగా రూ.5లక్షల వరకు జరిమానా విధిస్తారు.
- ❖ మంత్రగాళ్ళ నెపంతో హత్య చేయడం వంటి సంఘటనలపై పోలీసులు, పరిపాలనా విభాగాలు, ఎన్జీవోలు, పౌర సమాజాలతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి.
- ❖ బిల్లు ప్రకారం జరిమానాను నేరానికి తగిన శిక్షగా భావించినప్పుడు ఆ మొత్తాన్ని బాధితుడికి లేదా ఆ బాధిత కుటుంబాలకు అందేలా చూడాలి.

**Key Words:**

Assom witch hunding bill approved by President Ramnath Kovind - in telugu

**ప్ర. మంత్రగాళ్లు అనే నెపంతో వారిపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకొచ్చింది?**

<u>1) అసోం</u>　　2) బీహార్

3) ఛత్తీస్‌గఢ్ 4) పశ్చిమబెంగాల్

# డిఫెన్స్ & సెక్యూరిటీ

## ఆయుధాల లైసెన్స్ వ్యవస్థ జాతీయ సమాచార కేంద్రం

2019 ఏప్రిల్ 19 నుండి ఆయుధాల లైసెన్స్ వ్యవస్థకు సంబంధించి జాతీయ సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ భావిస్తోంది.

- ఆయుధాల నిబంధనలు 2016ను సవరించడం ద్వారా ఆయుధాల చట్టం, 1959 (1959లోని 54) సెక్షన్ 44 కింద అధికారాలను కలిగి ఉండేవిధంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.
- ఈ నిబంధనలను ఆయుధాల (రెండో సవరణ) నిబంధనలు 2018గా పిలుస్తారు.

**ప్రాముఖ్యత:**

- ఇది అధీకృత/వ్యక్తిగత తుపాకి గల ప్రైవేట్ వ్యక్తులపై నిఘా కలిగి ఉండేందుకు అవకాశమిస్తుంది. దేశంలో చాలామంది పలు సందర్భాలలో నేరాలకు పాల్పడినట్లు మరియు ఇతరుల ప్రాణాలు బలయ్యేవిధంగా జరిపే కాల్పులకు కారణమవుతున్నారు.
- ఇది ఎవరికిపడితే వారికి ఆయుధాల వినియోగ లైసెన్సులను ఇవ్వకుండా ఉండటాన్ని, లైసెన్సులు ఇవ్వడంలో వారి పూర్వ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి ఉపయోగపడుతుంది.

**నేషనల్ డేటాబేస్ ఆఫ్ ఆర్మ్స్ లైసెన్స్ సిస్టమ్:**

- పాత కొత్త అనే తేడా లేకుండా ఆయుధాల లైసెన్స్ కలిగిన వారందరూ ఈ డేటాబేస్‌కు అనుసంధానించబడతారు. వీరికి యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ (యుఐఎన్) జారీ చేస్తారు.
- ప్రతీ లైసెన్సింగ్, రెన్యూవింగ్ అథారిటీ సంబంధిత సమాచారాన్ని నేషనల్ డేటాబేస్‌లో చేర్చాలి. యుఐఎన్ లేని ఆయుధ లైసెన్సును చెల్లనిదిగా భావిస్తారు.
- అదనంగా ఒకటి కంటే ఎక్కువ ఆయుధ లైసెన్సులు కలిగినవారు 2019 ఏప్రిల్ 1 నుండి ఒకే లైసెన్స్‌ను పొందాల్సి ఉంటుంది.

**Key Words:**
National Database of Arms License System - In telugu

## బ్రహ్మోస్ క్షిపణి

తాజాగా బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించారు.

- తీవ్రమైన వాతావరణ పరిస్థితులలో భారత సైన్యం కోసం జీవితకాల పొడిగింపు కార్యక్రమంలో భాగంగా మొబైల్ అటానమస్ లాంచర్ నుండి దీనిని పరీక్షించారు.

**బ్రహ్మోస్ క్షిపణి:**

- బరువు 2.5 టన్నులు. భారతదేశ ఎస్‌యు-30 యుద్ధ విమానంపై మోహరించిన అత్యంత బరువైన క్షిపణి. ఆయుధాలను మోసుకెళ్ళేందుకు దీనిని 'హెచ్ఎఎల్' మార్పులు చేసింది.
- భూమి, సముద్రం, గాలి నుండి ప్రయోగించే సామర్థ్యంతో కూడిన బహుళ వేదిక, బహుళ మిషన్ ప్రపంచస్థాయి ఆయుధం.
- భారతదేశ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ), రష్యాకు చెందిన ఎన్‌పిఓఎంల జాయింట్ వెంచర్.
- బ్రహ్మోస్ అనే పేరును రెండు నదుల నుండి స్వీకరించారు. బ్రహ్మపుత్ర, మోస్క్వా.
- దీని లక్ష్య ఛేదన సామర్థ్యం 290-300 కి.మీ.

**Key Words:**
Brahmose Missile - In telugu

# అంతర్జాతీయాంశాలు

## వలసల కోసం మొట్టమొదటి ప్రపంచ ఒడంబడికకు ఐక్యరాజ్యసమితి అంగీకారం

వలసదారుల హక్కులను బలోపేతం చేయడం వారి సమస్యలను పరిష్కరించడం, అంతర్జాతీయ వలసలను ఉత్తమంగా నిర్వహించేందుకు 'గ్లోబల్ కాంపాక్ట్ ఫర్ సేఫ్, ఆర్డర్లీ అండ్ రెగ్యులర్ మైగ్రేషన్'కు ఐక్యరాజ్యసమితి తొలిసారి ఆమోదం తెలిపింది.

- ఈ ఒడంబడికను 2018 డిసెంబర్‌లో మొరాకోలో ప్రపంచ దేశాల అధినేతలు అధికారికంగా ఆమోదించనున్నారు.

**ముఖ్యాంశాలు:**

- అంతర్జాతీయ వలసలకు సంబంధించి విస్తృత శ్రేణి కోణాలను కనుగొనేందుకు ఇది తొలి ఇంటర్ గవర్నమెంటల్ ఒప్పందంగా ఉండనుంది.
- వలసదారుల హక్కుల సంరక్షణ నిమిత్తం దీనిలో 23 లక్ష్యాలను చేర్చడం జరిగింది. దీనిలో వలసలకు చట్టబద్ధ అవకాశం, అక్రమ రవాణాను, స్మగ్లింగ్‌ను అరికట్టడం, వలసల వలన వచ్చే ఆర్థిక ప్రయోజనాలు వంటి అంశాలు చేర్చారు.
- ఇది చట్టబద్ధంగా కట్టుబడి ఉండేది కాదు.

**ఆవశ్యకత:**

- ప్రపంచ జనాభాలో 3 శాతంగా ఉన్న 250 మిలియన్లకు పైగా వలసదారులు ప్రపంచ జీడీపీలో 10 శాతం వాటా కలిగి ఉన్నారు. వలసదారుల ఆదాయం వారి మాతృ దేశ అభివృద్ధిలో భారీ భాగస్వామ్యాన్ని కలిగి ఉంటోంది.

**ప్రయోజనాలు:**

- వలసదారులు, జాతీయ కార్మికుల నుండి ఉత్తమమైన ఫలితాలు, ఉత్పత్తి వచ్చేందుకు గ్లోబల్ కాంపాక్ట్ ఫర్ మైగ్రేషన్ (జిసిఎం) ఒక అంతర్జాతీయ వేదికను ఏర్పరుస్తుంది.
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ఎజెండా 2030లోని లక్ష్యం 10.7కు జిసిఎం తోడ్పాటునందించనుంది.

**Key Words:**
Global Compact for Migration - In Telugu

# శాస్త్ర-సాంకేతికాంశాలు

## తొలి రిమోట్ కంట్రోల్ మైక్రోస్కోప్‌ను ఆవిష్కరించిన మద్రాస్ ఐఐటి

ప్రపంచంలోనే తొలిసారిగా రిమోట్ కంట్రోల్ ద్వారా పనిచేసే మైక్రోస్కోప్‌ను మద్రాసు ఐఐటి అందుబాటులోకి తెచ్చింది.

**అభివృద్ధి చేసినది:**

- లీప్ (లోకల్ ఎలక్ట్రోడ్ ఆటం ప్రోబ్)గా వ్యవహరించే దీనిని మద్రాస్ ఐఐటీతో కలిసి ఐఐటీ ఢిల్లీ, కాన్పూర్, ముంబై, ఖరగ్‌పూర్, రోపార్, ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్ బోర్డ్ ఆఫ్ రీసర్చ్ ఇన్ న్యూక్లియర్ సైన్సెస్ (బిఆర్ఎన్ఎస్) వంటి సంస్థలు రూ.40 కోట్లతో రూపొందించాయి.

**LEAP మైక్రోస్కోప్:**

- ఇది అధిక పనితీరు స్వభావం గల సూక్ష్మదర్శిని. ఇది పదార్థాలలో అణువు అణువును ఖచ్చితంగా చూపించగలుగుతుంది.
- ఇది లోహాలలో అణుస్థాయి వీక్షణను అందిస్తుంది. తద్వారా ఉక్కు పరిశ్రమల నుండి ఆటోమొబైల్స్ వరకు ఎనర్జీ పరిశ్రమల నుండి రవాణా రంగం వరకు విస్తృత శ్రేణిని దృక్కోణాన్ని ప్రభావితం చేస్తుంది.
- నానోటెక్నాలజీ వంటి పరిశోధనల్లో మరింత తోడ్పాటును అందిస్తుంది.

## Key Words:

Leap Microscope - In telugu

## హైథ్రస్ట్ వికాస్ ఇంజిన్‌ను విజయవంతంగా పరీక్షించిన ఇస్రో

జిఎస్ఎల్‌వి-ఎంకె3 కోసం హైథ్రస్ట్ వికాస్ ఇంజిన్‌ను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది.

- ఈ ఏడాది చేపట్టబోయే మిషన్లలో తమ అంతరిక్ష నౌకలను మోసుకెళ్ళే శక్తిని అధికం చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తన మూడు ఉపగ్రహ వాహక నౌకలను సిద్ధంగా ఉంచింది.
- వీటికి తగిన శక్తిని అందించేందుకు అంతరిక్ష సంస్థ వికాస్ ఇంజన్లను మెరుగుపరిచింది.
- ఈ హైథ్రస్ట్ ఇంజిన్ జులై 15న అర్హత సాధించినట్టు ఇస్రో తెలిపింది.

**ప్రధాల లాభాలు:**

- హై థ్రస్ట్ వికాస్ ఇంజిన్ యొక్క ప్రధాన ప్రయోజనం అత్యంత బరువైన జిఎస్ఎల్‌వి-మార్క్-3 ఉపగ్రహాన్ని ప్రయోగించడం. దీనిని 4000 కి.గ్రా. బరువుతో ప్రయోగించనున్నారు. ఇది మూడో ఎంకె-3 మిషన్.
- తొలి ఎంకె-3ని 2017 జూన్‌లో 3200 కి.గ్రా. బరువుతో ప్రారంభించగా రెండో దానిని 3500 కి.గ్రా.లతో చేయనున్నారు.
- వికాస్ ఇంజిన్ అనేది పిఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ, జీఎస్ఎల్‌విఎంకె-3 వాహక నౌకల పేలోడ్ సామర్థ్యాన్ని పెంచుతుంది.

**ముఖ్యాంశాలు:**

- ఇస్రో తన శుద్ధమైన సురక్షిత సెమీ క్రయోజనిక్ ఇంజన్‌తో కూడిన ఎంకె-2లో ప్రవేశపెట్టడం ద్వారా వికాస్ ఇంజన్‌ను ఇస్రో తొలగించనుంది.
- వికాస్ ఇంజిన్‌కు సంబంధించిన మెరుగుదలను తమిళనాడులోని మహేంద్రగిరి వద్ద గల ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో చేపట్టారు.
- రాబోయే నెలల్లో ఆధునీకరించిన వికాస్ ఇంజిన్ ఫలితాలను పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీలలో చూడొచ్చు.
- భారీ ఉపగ్రహాలను మోసుకెళ్ళే రెండో పరీక్ష నౌక అయిన ఎంకె-3-డి2 నిర్మాణంలో ఉంది.
- తదుపరి మిషన్-ఎంఐలో కొత్త ఇంజిన్ ఉపయోగించబడుతుంది.

**వికాస్ ఇంజిన్:**

- వికాస్ అనే ద్రవ్య ఇంధన ఇంజిన్లను 1970లలో ఇస్రో అభివృద్ధి చేసింది. అప్పటి నుండి ఇది 5 వేరియంట్లలో దర్శనమిస్తోంది. వికాస్-2, వికాస్2బి, వికాస్-ఎక్స్, వికాస్-4, వికాస్-4బి.
- ప్రస్తుతం 4బి ఇంజిన్‌ను పీఎస్ఎల్వీలోని రెండో దశలో జీఎస్ఎల్వీ-ఎంకె-2లోని రెండోదశ, నాలుగోదశలో, జీఎస్ఎల్వీ ఎంకె-3లోని రెండు ఇంజిన్ల ప్రధాన ఇంధనంగా ద్రవస్థితిలో ఉపయోగిస్తున్నారు.

## Key Words:

High Thrust of Vikas Engine - In telugu

# పాలిటీ & గవర్నెన్స్

## స్టాండింగ్ కమిటీ ముందుకు మానవ అక్రమ రవాణా బిల్లు తెచ్చేలా డిమాండ్

మానవ అక్రమ రవాణా (నివారణ, సంరక్షణ, పునరావాసం) బిల్లు 2018ని జులై 18న పార్లమెంటులో ప్రవేశపెట్టారు. దీని ముసాయిదాను మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించింది.

- కాగా సమాజంలోని న్యాయవాదులు, సెక్స్‌వర్కర్లు, లింగమార్పిడి వ్యక్తుల హక్కుల కార్యకర్తలు, బాలల హక్కులపై పనిచేస్తున్న సంఘాలు, కార్మిక హక్కుల సంఘాలు, పౌర హక్కుల సంఘాలవారు వారి వారి నేపథ్యాల మేరకు ఈ బిల్లు ప్రస్తుత రూపాన్ని వ్యతిరేకించారు.
- ఆయా సంఘాల ప్రతినిధులు ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందు స్టాండింగ్ కమిటీ పరిశీలనకు పంపించాలని డిమాండ్ చేశారు.
- అక్రమ రవాణాను శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తున్న ఈ బిల్లు సెక్స్ వర్కర్ల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.

**బిల్లు స్వభావం - దాని ప్రభావం:**

- ఈ బిల్లు అక్రమ రవాణాను, సెక్స్ వర్క్‌ను ఒకే ఘాటున కట్టిందని 'నేషనల్ నెట్వర్క్ ఆఫ్ సెక్స్ వర్కర్స్' సంస్థ తెలిపింది.
- బిల్లును రూపొందించటంలో మంత్రిత్వశాఖ సెక్స్‌వర్కర్ల అభిప్రాయాలను సమ్మతిని తెలుసుకునేందుకు వారితో సంప్రదింపులు జరపలేదని తెలిపింది.
- గత నాలుగు నెలలుగా ఏడు రాష్ట్రాలు, 34 జిల్లాల్లో నేషనల్ నెట్వర్క్ ఆఫ్ సెక్స్ వర్కర్స్ సంస్థ విస్తృతమైన సంప్రదింపులు చేపట్టింది. దీని ఆధారంగా మహిళా సంఘాలు, కార్మిక సంఘాలు, బాలల హక్కుల సంఘాలు, న్యాయవాదులు, సెక్స్‌వర్కర్లు అంతా సంఘటితమై ప్రతిపాదిత ముసాయిదా బిల్లును వ్యతిరేకిస్తున్నారు.
- సంగ్రామ్, వాంప్ సంస్థలు చేపట్టిన తాజా అధ్యయనం ప్రకారం మహారాష్ట్రలో 'రైడ్ అండ్ రెస్క్యూ' పట్టుబడిన 243 మహిళల్లో 193 మంది వయోజనులు మరియు వారి సమ్మతి మేరకు సెక్స్‌వర్క్‌ను చేస్తున్నట్లు తేలింది.
- వీరి నుండి ఎటువంటి సమ్మతి తెలుసుకోకుండానే పునరావాస కేంద్రాల్లో ఉంచారు. కాగా ఇటువంటి సందర్భాల్లో పోలీసుల నుండి పారిపోయే సందర్భాల్లో పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.
- రైడ్ లలో పట్టుబడిన సెక్స్‌వర్కర్ల జీవితాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ బిల్లు మరింత అధికారాన్నిస్తోంది.
- ఈ బిల్లు కింద ప్రతీ జిల్లా డిస్ట్రిక్ట్ యాంటీ ట్రాఫికింగ్ కమిటీని

కలిగి ఉంటుంది. బాధితుల విషయంలో దీని నిర్ణయమే అంతిమంగా ఉంటూ కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం లేకుండా ఉంటుంది.

- భారతదేశంలో ఎక్కడికైనా సంచరించే హక్కు ఉన్నప్పటికీ ప్రతిపాదిత బిల్లు ప్రకారం బాధితులు తమ సమ్మతికి వ్యతిరేకంగా స్వస్థలాలకు వెళ్లాల్సి ఉంటుంది.
- బాధితులు తమ స్వగృహాలలో నిర్బంధానికి గురౌతూ మైనర్ పిల్లల నుండి వేరుగా ఉండేలా బిల్లు పేర్కొంటుంది. ఈ బిల్లు తమ కుటుంబంతో తిరిగి కలిసిపోవడాన్ని గూర్చి ఏమి పేర్కొనలేదు.
- 'సెక్స్‌వర్క్'ను వృత్తిగా భావించినవారికి, లింగమార్పిడి వ్యక్తిగా గుర్తింపు పొంది చదువును, ఉద్యోగాన్ని జీవితాన్ని కోల్పోయినవారికి ఈ బిల్లు ఎటువంటి న్యాయం చేయకపోగా వారిని నేరస్థులుగా, దోషులుగా శిక్షించే ప్రయత్నం చేస్తుందనేది కార్యకర్తల ఆందోళన.
- తమ ఇష్టానుసారం సెక్స్‌వర్క్‌ను వృత్తిగా భావించిన వారికి ఈ బిల్లు నుండి మినహాయింపునిచ్చి రక్షణ కల్పించాలనేది ప్రధాన డిమాండ్.

**బిల్లు ముఖ్యాంశాలు:**

- మానవ అక్రమ రవాణాకు సంబంధించి తీవ్రమైన విస్తృత అంశాలను పరిగణనలోకి తీసుకుంది.
- బలవంతపు చాకిరీ, బిక్షమెత్తడం, వివాహాల కోసం మహిళలను, చిన్న పిల్లలను అక్రమంగా తరలించడం, రసాయన పదార్థాల ప్రయోగాలకు, ముందస్తు లింగపరిపక్వత కోసం హార్మోన్లను ప్రయోగించడం వంటివి మానవ అక్రమ రవాణా కింద తీవ్రమైన అంశాలుగా పరిగణిస్తారు.
- ఇది మానవ అక్రమ రవాణాను ప్రోత్సహించడం అందుకు తగిన సౌకర్యాలు కల్పించడానికి తగిన శిక్షలను కూడా వివరించింది.
- ఇది బాధితులను, సాక్ష్యులను, ఫిర్యాదులను వారివారి గుర్తింపును దాచిపెట్టడం ద్వారా 'గోప్యత'ను పాటిస్తుంది. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వారి ఫిర్యాదులను రికార్డ్ చేస్తారు.
- ఇది నిర్దేశిత సమయంలో విచారణ పూర్తయ్యేలా బాధితులకు పునరావాసం కల్పించేలా నిబంధనలను రూపొందించి, ఫిర్యాదు స్వీకరించిన ఏడాదిలోపు విచారణ పూర్తి చేయాలి. బాధితుల అనారోగ్య ఆపత్కాల పరిస్థితులను బట్టి నెలలోపే పునరావాసాన్ని కల్పించాలి. తర్వాత చార్జ్‌షీట్ దాఖలైన రోజు నుండి 60 రోజుల్లో తగినంత ఉపశమనాన్ని కల్పించాలి.
- కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలో సంస్థాగత యంత్రాంగం ఏర్పాటు చేయాలి. మానవ అక్రమ రవాణాకు సంబంధించిన నివారణ, సంరక్షణ, విచారణ, పునరావాస చర్యలను ఈ యంత్రాంగం చేపడుతుంది. జాతీయ స్థాయిలో యాంటీ ట్రాఫికింగ్ బ్యూరో అనేది నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తుంది..
- శిక్షలను 10 సంవత్సరాల నుండి జీవితకాలం, రూ.1లక్షలకు తగ్గకుండా జరిమానా ఉండేలా బిల్లులో పేర్కొన్నారు.

**బిల్లు ఆవశ్యకత:**

- 2012 నుండి 2017 మధ్య 3 లక్షల మంది చిన్న పిల్లలు కనపడకుండా పోయినట్లు ప్రభుత్వ సమాచారం. వీరిలో లక్ష మందిని ట్రేస్ చేయగల్గినప్పటికీ ఎక్కువ మంది అక్రమ రవాణాకు గురైనట్లు భయాలు వ్యక్తమవుతున్నాయి.
- పేదరికం, ఉద్యోగ అవకాశాల కొరత అనేది పశ్చిమబెంగాల్, ఒడిశా, బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలలోని యువతులు వ్యభిచారంలోకి దిగేలా చేస్తున్నాయి.

**ఇప్పటికే ఉన్న చట్టాలు - నిబంధనలు:**

- ఇప్పటికే ఉన్న నిబంధనలు, చట్టాలు అక్రమ రవాణాను, దోపిడీని అరికట్టే విధంగా ఉన్నప్పటికీ కొత్త చట్టం ఆవశ్యకతపై నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.
- ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్)యాక్ట్ 1956 అనేది అక్రమ రవాణాను, సెక్స్‌వర్క్‌ను ఒక విధంగా పరిగణించింది. ప్రస్తుత ముసాయిదా బిల్లు 1956 చట్టాన్ని అనుసరిస్తోందనేది పలువురి అభిప్రాయం.
- ప్రతిపాదిత బిల్లులోని 'రెస్క్యూ, రైడ్' పదజాలంగా తీవ్రంగా ఉందని, నిర్బంధ చాకిరీ నుండి కార్మికులను విడుదల చేసేందుకు రూపొందించిన బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబాలిషన్) యాక్ట్ 1976లో పేర్కొనని రిస్క్యూ-రిహాబిలిటేషన్ ఏర్పాటు మరియు నిర్బంధ చాకిరీని ఈ బిల్లు బొటాబొటిగా పేర్కొందని కార్మిక సంఘాలు తెలిపాయి.

## Key Words:

Complete details about Human Trafficking Bill 2018 - in Telugu